

# నవభూమి

## తెలంగాణ అనుబంధం

05 ఫిబ్రవరి,2025 బుధవారం పేజిలు:6

www.epaper.navabhoomi.in


## ఎస్సీ వర్గీకరణపై అసెంబ్లీ సాక్షిగా

# సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన



**హైదరాబాద్:** ఎస్సీ వర్గీకరణపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. అన్నీ రాష్ట్రాల కంటే ముందే వర్గీకరణను తామే అమలు చేస్తామని మరోసారి సీఎం ప్రకటించారు. వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేశామని, ఆ కమిషన్ తాజాగా రిపోర్టు ఇచ్చిందని ఆయన చెప్పారు. ఆ కమిషన్ కూడా ఎస్సీ వర్గీకరణ చేయాలనే సిఫార్సు చేసినట్లు అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు తాము కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు. తెలంగాణలో ఎస్సీల్లో మొత్తం 59 ఉప కులాలను ఏకసభ్య కమిషన్ గుర్తించిందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వారిని మూడు గ్రూపులుగా వర్గీకరించా లని కమిషన్ సిఫార్సు చేసినట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఎస్సీలను గ్రూప్ 1, 2, 3గా వర్గీకరించాలని కమిషన్ సూచించిందని, మొత్తం 15 శాతం రిజర్వేషన్లను 3 గ్రూపులకు పంచుతూ సిఫార్సు చేసినట్లు ఆయన తెలిపారు. గ్రూప్-1లో 15 ఉప కులాలకు ఒక శాతం రిజర్వేషన్ ఇవ్వాలని చెప్పినట్లు సీఎం పేర్కొన్నారు. ఆ 15 ఉపకులాల జనాభా 3.288 శాతంగా ఉందని ఆయన వెల్లడించారు. గ్రూప్-2లోని 18 ఉప కులాలకు 9 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కమిషన్ చెప్పిందని, ఆ 18 ఉప కులాల జనాభా 62.748గా ఉందని సీఎం తెలిపారు. గ్రూప్-3లోని 26 ఉప కులాలకు 5 శాతం రిజర్వేషన్‌ను ఏకసభ్య కమిషన్ సిఫార్సు చేసినట్లు సీఎం చెప్పారు. ఈ 26 ఎస్సీ ఉప కులాల జనాభా 33.963 శాతంగా ఉందని పేర్కొన్నారు.

## కౌన్సిల్‌లో సమగ్ర ఇంటింటి

# కుటుంబ సర్వే నివేదిక

### ❑ సభ్యుల ప్రశ్నలకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సమాధానం



**హైదరాబాద్, ఫిబ్రవరి 4, నవభూమి ప్రతినిధి-** షెడ్యూల్ కులాలు, తెగలు, వెనుకబడిన తరగతులు, రాష్ట్రంలోని ఇతర బలహీన వర్గాల సంక్షేమానికి విధానాల రూపకల్పన చేయడానికి ప్రభుత్వం కుటుంబ సర్వే సమాచారాన్ని ఉపయోగిస్తుంది రాష్ట్రంలో మొత్తం బీసీల సంఖ్య 56. 33 శాతం అని సమగ్ర ఇంటింటి సర్వే ద్వారా తేలింది. ఈ సంఖ్యల ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు, బడ్జెట్లో కేటాయింపులకు సర్వే సమాచారాన్ని వినియోగిస్తాం సర్వే సమాచారం ఆధారంగా సమగ్రత, పారదర్శకత ప్రాతిపదికగా నడిచే పాలనకు నూతన దశ ప్రారంభాన్ని ఈ సర్వే సూచిస్తుంది ఈ సర్వే సమాచారం ఆధారంగా రాబోయే రోజుల్లో చాలా చేయబోతున్నాం. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రజల వివిధ రకాల స్థితిగతులపై ఫుల్ బాడీ చెకప్ ఒక ఎక్సరే లాంటిది. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్దతతో ఉందని ఈ సర్వే స్పష్టం చేస్తుంది రాష్ట్రంలో 3.56 లక్షల మంది సర్వేలో పాల్గొనలేదు ఇందులో కేసీఆర్, కేటీఆర్, హరీష్, పల్లా రాజేశ్వర్ రెడ్డి లాంటి వారు ఉన్నారు. వారు ఇప్పుడు ఆసక్తి కనబరిచి సమాచారం ఇస్తే తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నాం టిఆర్ఎస్ నాయకులు సమగ్ర కుటుంబ సర్వే పేరిట ఒకేరోజు ఆరు గంటల్లో సర్వే పూర్తి చేశామని తెలిపారు.

మీరు చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ఏం చేసుకున్నారో.. ఎవరికీ తెలియదు. మీరు అధికారం గా చేసి ఉంటే సభలో పెట్టలేదు బహిరంగంగా ప్రకటన చేయలేదు కాబట్టి అది అధికారిక డాక్యుమెంట్ ఎలా అవుతుంది రాష్ట్రంలో కులగణనపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి సైంటిఫిక్ సర్వే జరగలేదు. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలోనే ఇది మొదటిది. సర్వే ఆధారంగా రాష్ట్ర వనరులు సంపదను అభివృద్ధికి కావలసిన విధంగా వినియోగిస్తాం. రాజకీయ, విద్య, ఆర్థిక రంగాల్లో వెనుకబడిన వారిని గుర్తించి ఆ వర్గాల ప్రగతికి వినియోగిస్తాం. బలహీన వర్గాలకు మేలు జరగాలన్న ఆలోచన ఉండదు కాబట్టి టిఆర్ఎస్ నాయకులకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వే పై నమ్మకం ఉండదు 4 ఫిబ్రవరి 20 24న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. 16 ఫిబ్రవరి 20 24న అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం జరిగింది 10 అక్టోబర్ 24న సర్వే కోసం జీవో విడుదల చేశారు సర్వే పర్యవేక్షణకు సీనియర్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అధ్యక్షతన 19 అక్టోబర్ 24 న కమిటీ ఏర్పాటు జరిగింది వివిధ ప్రజా సంఘాలు సామాజికవేత్తలు మేధావులు ఇతర భాగస్వాములు అభిప్రాయాలు పరిగణలోకి తీసుకొని సర్వే షెడ్యూల్ను రూపొందించాం. హౌస్ లిస్టింగ్ షెడ్యూల్, సర్వే షెడ్యూల్, ఎన్ని మరేటర్లకు మార్గదర్శకాలు జారీ చేశాం. సర్వే ఫారం లో మొత్తం 57 ప్రశ్నలు ఉండగా అదనపు, ఉప ప్రశ్నలతో కలిపి మొత్తం 75 క్షేత్రస్థాయిలో సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల అంశాలకు సంబంధించిన సమాచారం సేకరించబడింది

రాష్ట్రంలోని ప్రతి జిల్లాను 150 కుటుంబాలతో కూడిన ఎన్యూమరేషన్ బ్లాక్ గా విభజించి తద్వారా 94,261 బ్లాక్ లను ఏర్పాటు చేశారుప్రతి ఎన్యూమరేషన్ బ్లాక్ కి ఒక ఎన్ యు మారేటర్ ను మరియు ప్రతి పదిమంది ఎన్ని మరేటర్లను పర్యవేక్షించడానికి ఒక సూపర్వైజర్ ను నియమించారు తద్వారా రాష్ట్రవ్యాప్తంగా 1, 03, 889 ఎన్యుమరేటర్లు సూపర్వైజర్లను నియమించడం జరిగింది 6 నవంబర్ 20 24న హౌస్ లిస్టింగ్ ప్రారంభమైంది 6 నవంబర్ నుంచి 8 నవంబర్ వరకు మూడు రోజులపాటు హౌస్ లిస్టింగ్. అసలైన సర్వే 9 నవంబర్ 24 నుంచి తెలంగాణ గవర్నర్ గారితో ప్రారంభమైంది. సర్వే మొత్తం 50 రోజుల్లో పూర్తయింది. సర్వే పూర్తయ్యే సమయానికి గ్రామీణ ప్రాంతంలో 66,99,62 నగర ప్రాంతంలో 45, 15, 532 కాగా మొత్తం సర్వే చేసిన కుటుంబాల సంఖ్య 1,12,15,1134

సర్వే నుంచి వచ్చిన ఫలితాలు రాష్ట్రంలో 3, 54, 77,554 మందిని సర్వే చేయడం జరిగింది. ఈ మొత్తంలో సామాజిక వర్గాల వారి సంఖ్య ఇలా ఉంది ఎస్సీలో 61,84,3119 ఉండగా ఇది మొత్తంలో 17.43 శాతం బిసి(ముస్లిం మైనారిటీలు మినహా) 1,64 ,09 ,179 ఉండగా ఇది మొత్తంలో 46.25% ముస్లిం మైనార్టీలలో మొత్తం 44, 57, 012 ఉండగా ఇది మొత్తంలో 12.56% గా ఉంది ముస్లిం మైనారిటీలలో బీసీలుగా 35, 76, 588 ఉండగా ఇది మొత్తంలో 10.08% గా ఉంది ముస్లిం మైనారిటీలలో ఓసీలు 8, 80,424 ఉండగా ఇది మొత్తంలో 2.48 శాతంగా ఉంది.

## ఎస్సీ వర్గీకరణకు

# బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు

### ❑ అసెంబ్లీలో మాజీ మంత్రి కేటీఆర్ చేసిన ప్రసంగం



**హైదరాబాద్, ఫిబ్రవరి 4, నవభూమి ప్రతినిధి-** ఎస్సీ వర్గీకరణ కోసం ప్రభుత్వం చేసిన ప్రకటనను పూర్తిగా మద్దతు ఇస్తున్నామని, ప్రభుత్వం వర్గీరణ కోసం చేసే ప్రతి ప్రయత్నానికి అండగా ఉంటామని తెలిపుతున్నాము కాంగ్రెస్ పార్టీ వర్గీకరణ కోసం పోరాడితే.. మా ప్రభుత్వం ఏదో అడ్డుకున్నట్లు చిత్రీకరించే ప్రయత్నాన్ని రేవంత్ రెడ్డి చేసిండు వర్గీకరణ కోసం గాంధీభవన్ వద్ద అమరులైన ఉద్యమకారులకు, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకుంటే తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ గుర్తించి ఆర్థిక సహాయం అందించారు కానీ ప్రభుత్వం 2014, 29 నవంబర్లో దీక్ష దివాస్ సందర్భంగా అప్పటి గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ గారు తీర్మానంని వర్గీకరణ కోసం అసెంబ్లీలో ప్రవేశపెట్టడం జరిగింది అవసరమైతే రాజ్యాంగ సవరణ చేసి అయినా వర్గీకరణ కోసం చట్టం చేయాలని ఆనాడు ఇదే శాసనసభలో తీర్మానం చేసాము కేవలం తీర్మానం చేసి చేతులు దులుపుపోకుండా తీర్మాన కాపీని నేరుగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి స్వయంగా వెళ్లి అందించడం జరిగింది సామాజిక స్వేచ్ఛ లభించకుండా.. చట్టం ద్వారా లభించే ఏ హక్కు అయినా నిరర్థకమన్న అంబేద్కర్ స్ఫూర్తితో బోధించు సమీకరించి పోరాడు అన్న ఆయన నినాదంతో మా పార్టీ ముందుకు పోయింది ఇదే స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమాన్ని నిర్వహించింది వర్గీకరణ కోసం సుప్రీంకోర్టులో దేశంలోని ప్రముఖ న్యాయనిపుణులను పెట్టి కేసు వాదించడం జరిగింది జస్టిస్ షమీం అక్తర్ నివేదికలో రెండు ఆసక్తికరమైన అంశాలు ఉన్నాయి సామాజికంగా ఆర్థికంగా, విద్యాపరంగా అవకాశాలు ఉండాలని చెప్పింది మా ప్రభుత్వం అధికారంలో ఉన్న తొమ్మిది సంవత్సరాలలో దళిత పారిశ్రామికవేత్తలను తయారు చేసేందుకు మా ప్రభుత్వం ప్రయత్నం చేసింది అనాడు దళిత పారిశ్రామికవేత్త అయిన వినోద్ కాంబ్లి చెప్పిన ఫైట్ ద కాస్ట్ విత్ కాపిటల్ అన్న స్ఫూర్తితో ఆర్థికంగా దళిత పరిశ్రామిక వేత్తలను తయారు చేసేందుకు ప్రయత్నం చేసింది ఈ కమిషన్ సిఫార్సులను దృష్టిలో ఉంచుకొని చేవెళ్లలో కాంగ్రెస్ ఇచ్చిన దళిత గిరిజన డిక్లరేషన్ లో ఇచ్చిన హామీల మేరకు 12 లక్షల దళిత బందును ఇవ్వాలి రానున్న రాష్ట్ర బడ్జెట్లో ఇందుకు భారీగా నిధులు కేటాయించాలి రాష్ట్ర ప్రభుత్వం 18 శాతం దళితులకు 12 శాతం గిరిజనులకు ప్రభుత్వ కాంట్రాక్టు ప్రొక్యూర్ మెంట్ లో రిజర్వేషన్ ఇస్తామని చెప్పిన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని వెంటనే అమలు చేయాలి రాష్ట్రప్రభుత్వం పార్టీ తరఫున గత ఎన్నికల ముందు వచ్చిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి లిబలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ద్రోహానికి నిరసనగా అసెంబ్లీ నుంచి వాకౌట్ చేసిన బిఅర్ఏస్లి బలహీన వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ద్రోహానికి నిరసనగా అసెంబ్లీ నుంచి వాకౌట్ చేస్తున్నట్లు తెలిపిన కెటిఅర్ బీసీల సంఖ్యను ఐదు శాతం తగ్గించి బీసీల గొంతు కోసిన ప్రభుత్వ కుట్రను నిరసనగా వాకౌట్ చేస్తున్నాము రాష్ట్ర ప్రభుత్వం బీసీ జనాభాను తగ్గించిన తీరును రాష్ట్రంలోని బలహీన వర్గాలందరూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

వారి వాదనను, భాదను అసెంబ్లీలో తెలుపుదామంటే ప్రభుత్వం అవకాశం ఇవ్వలేదు బలహీన వర్గాల అంశానికి సంబంధించి బలహీన వర్గాల వాదనను అసెంబ్లీలో వినిపించేందుకు అవకాశం ఇవ్వలేదు బీసీల విషయంలో కాంగ్రెస్ పార్టీ చేసిన దగాను మోసాన్ని%ా% గొంతు కోసిన తీరును నిరసిస్తూ శాసనసభ నుంచి వాకౌట్ చేస్తున్నామని కేటీఆర్ పేర్కొన్నారు.

# భారీ అగ్నిప్రమాదం



**హైదరాబాద్, నవభూమి -** చర్లపల్లి పారిశ్రామికవాడ లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. సుగుణ రసాయన పరిశ్రమ లో మంగళవారం సాయంత్రం ప్రమాదవశాత్తూ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. ఫ్యాక్టరీలోని కెమికల్ బ్యారెల్స్ ఒక్కొక్కటిగా పేలిపోతుండడంతో ప్రమాద తీవ్రత మరింత పెరుగుతోంది. భారీ పేలుళ్లతో మంటలు ఎగసిపడుతూ దట్టమైన పొగ చుట్టుపక్కల ప్రాంతం మొత్తం వ్యాప్తిస్తోంది. ఫ్యాక్టరీ పక్కనే రహదారి ఉండడంతో పేలుళ్ల ధాటికి ప్రయాణికులు పరుగులు తీశారు. స్థానికులు సైతం తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను ఆర్పే పయత్నాలు ముమ్మరం చేశారు. కాగా, ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం అందించిన సంఘ సేవ కర్త అయితపరం జ్యోతి



**చేగుంట ఫిబ్రవరి 5 నవభూమి-** మెదక్ జిల్లా చేగుంట మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో బేద్రమైన ప్రమీల వివాహానికి చేగుంట సంఘ సేవ కుడు అయితే పరంజ్యోతి ఆర్థిక సహాయం అందించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ చేగుంట మండల కేంద్రంలో చుట్టుపకల గ్రామాలలో తన వంతు సాయి సహకారాలు అందిస్తున్నారని పేదెంటి ఆడపిల్ల పిల్లలకు తన తోచిన విధంగా ఆర్థిక సాయం అందిస్తున్నానని తెలిపారు శ్రీనివాస్ కోరిన వెంటనే బెదిరమైన ప్రమీల వివాహానికి తన వంతు సహాయ సహకారాలు అందించి ఆర్థిక సాయం అందించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సంఘ సేవ కర్త అయిత పరంజ్యోతి రాజా గౌడ్ చౌదరి శ్రీనివాస్ సాయి కుమార్ పెళ్లికూతురు తల్లి తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి రబ్బి పోటీలలో మెదక్ జిల్లాకు 2వ స్థానం, కోచ్ కరణం రవికుమార్



**చేగుంట ఫిబ్రవరి 5 నవభూమి-** మెదక్ జిల్లా చేగుంట మండలం రబ్బీ పటీల్లో పాల్గొన్న విద్యార్థులకు కారణం రవికుమార్ శుభాకాంక్షలు తెలిపి ఈ సందర్భంగా మాట్లాడుతూ రా ష్ట్ర స్థాయి రగ్బీ పోటీలలో మెదక్ జిల్లాకు రెండవ స్థానం ఈ నెల 1,2,3వ తేదీలలో మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ లోని ప్రగతి మైదాన్ గ్రౌండ్ లో జరిగిన 7వ రాష్ట్ర స్థాయి అండర్ 15 సెమీ కాంటాక్ట్ రగ్బీ పోటీలలో మెదక్ జిల్లా అత్యంత ప్రతిభ చూపి రెండవ స్థానం కైవసం చేసుకొని వెండి పథకం సాదించి%శీ%దని మెదక్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు కరణం గణేష్ రవికుమార్,మల్లీశ్వరి తేలిపారు.రాష్ట్రం లోని 18 జిల్లాల నుండి బాలికల జట్లు పాల్గొనగా మెదక్ జిల్లా జట్టు లీగ్ లో భూపాలపల్లి పై,ప్రీ క్వార్టర్ ఫైనల్ లో మహబూబ్ బాద్ పై ,క్వార్టర్ ఫైనల్ లో మహబూబ్నగర్ జట్టు పై ,సెమీ ఫైనల్ లో సంగారెడ్డి పై గెలుపొంది,ఫైనల్ లో రంగారెడ్డి చేతిలో ఓడి రెండవ స్థానం కైవసం చేసుకుందని వారు తెలిపారు.మెదక్ బాలికల జట్టు కోచ్ గా ఉమారాణి వ్యవహరించగా.జిల్లా జట్టు వెండి పథకం సాధించడం పట్ల చేగుంట మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చంద్రకళ,పిడి దిలీప్,చేగుంట %గ్గాఊనూ% హెడ్ మాస్టర్ నీరజ,పిడి శారద, మెదక్ లోని తెలంగన రెసిడెన్షియల్ బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ తారాసింగ్, పిడి సరిత హర్షం వ్యక్తం చేశారు.

## ఖమ్మ మహాజన సంఘం నామినేషన్ల ప్రక్రియ పూర్తి

**ఖమ్మంనగరం, నవభూమి, ఫిబ్రవరి 4:** ఖమ్మం మహాజన సంఘం ఎన్నికలకు మంగళవారం నామినేషన్ల ప్రక్రియ స్వర్ణ భారతి కమ్మ వారి కల్యాణ మండపంలో జరిగింది. ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు సాగింది. సంఘ పెద్దల ఆధ్వర్యంలో నియమించబడిన కమ్మ మహా జన సంఘం కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు గత వారం రోజులుగా సంఘ సభ్యులతో మాట్లాడి కార్యావర్గాన్ని ఏకగ్రీవం చేసేందుకు ప్రయత్నించారు.

# పండగ సాయన్నను స్ఫూర్తిగా తీసుకోవాలి

- మెదక్ నేత నీలం మధు ముదిరాజ్
- మహాల్ ఎలికట్టలో పండగ సాయన్న, మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణకు నీలం మధుకు ఆహ్వానం



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** పేదల కోసం పోరాడిన గొప్ప యోధుడు పండుగ సాయన్న అని మెదక్ కంటెస్టెడ్ ఎంపీ, కాంగ్రెస్ నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఈనెల 9న ఫరూక్ నగర్ మండల పరిధిలోని మహాల్ ఎలికట్ట గ్రామంలో నిర్వహించే పండగ సాయన్న, మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాల ఆవిష్కరణ వేడుకలను గ్రామ ముదిరాజ్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ముదిరాజ్ నాయకులు, ఎన్ఎంఆర్ యువసేన నాయకులు మంగళవారం నీలం మధు ముదిరాజ్ నివాసానికి వెళ్లి ఆయను మర్యాదపూర్వకంగా కలిసి విగ్రహాల ఆవిష్కరణ వేడుకలకు ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ ధనవంతులతో పోరాడి పేదలకు సాయం చేసిన గొప్ప పోరాట యోధుడు పండుగ సాయన్న అని, ఆయన ఖ్యాతిని మరింతగా పెంచే బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ముదిరాజ్‌లు అన్నిరంగాల్లో రాణించాలని, ముదిరాజుల హక్కులను సాధించే వరకు పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ముదిరాజ్ లు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అదేవిధంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఆయన కొనియాడారు. సమాజంలో కుల, లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని, విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించారని అన్నారు. అనంతరం నీలం మధు ముదిరాజ్ ను పలువురు ముదిరాజ్ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తలారి మల్లేష్ ముదిరాజు గుడిమల్కాపూర్ మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఐక్యతతో ముందుకు వెళ్లాలని అన్నారు. షాద్ నగర్ తాలూకా సంఘం అధ్యక్షులు మంగ వెంకటేష్ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో చైతన్యం రావాలి సమాజంలో తోటి వారిని గౌరవిస్తూ మంచి నడవడికతో జాతి చైతన్యం కోసం అడుగులు వేయాలని అన్నార. తాలూకా యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ ముదిరాజ్ మాట్లాడుతూ షాద్నగర్లో నిర్వహించిన పండుగ సాయన్న కార్యక్రమం ఎంతో విజయవంతంగా చేశారు అదేవిధంగా అదే స్ఫూర్తితో మహల్ ఎలికట్ట పాలమూరు ప్రజా వీరుడు ఆపద్బాంధవుడైన నిరుపేదల దేవుడిగా పిలవబడిన పండుగ సాయన్న జ్యోతిని అఖండ జ్యోతిగా వెలిగించాలని గ్రామ గ్రామం నియోజకవర్గ జిల్లా రాష్ట్రస్థాయిలో ఇది ఒక ప్రభంజనం గా పండుగ సాయన్న వారసులుగా జాతి చైతన్యం ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఇదే స్ఫూర్తితో ప్రతి గ్రామాలలో పండుగసాయన వేడుకలు జరుపుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో షాద్ నగర్ తాలూకా మరియు మహల్ ఎలికట్ట గ్రామ పెద్దలు బైరముని మల్లేష్ ముదిరాజ్, చౌదరిగుడా మండల అధ్యక్షులు గుర్రంపల్లి మల్లేష్ ముదిరాజ్ తాలూకా ప్రధాన కార్యదర్శి పూజారి మల్లేష్ కోశాధికారి కొండే యాదయ్య ముదిరాజ్ మంగ అశోక్ ముదిరాజ్ తాలూకా యువత ఉపాధ్యక్షుల సభ్యులు పిట్టల అంజన్న ముదిరాజ్ నీరటి శివ ముదిరాజ్ చౌడపురం భీమయ్య ముదిరాజ్ ఎలికట్ట అధ్యక్షులు యువత ప్రధాన కార్యదర్శి ఢిల్లీ శివ ముదిరాజ్ కార్యవర్గ సభ్యులు కే వేణుగోపాల్ ముదిరాజ్, కార్యవర్గ సభ్యులు మరియు గ్రామ పెద్దలు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

### కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో

# తెలంగాణకు తీరని అన్యాయం

- కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్
- బండి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి చేపట్టిన నిరసన కార్యక్రమం
- 8 మంది ఎంపీలను గెలిపిస్తే కృతజ్ఞత లేకుండా రాష్ట్రానికి మొండి చేయి చూపించారు
- రానున్న ప్రతి ఎన్నికల్లో బిజెపికి ప్రజలు తగిన బుద్ధి చెప్పనున్నారు






**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 04, (నవభూమి ప్రతినిధి) :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకి జరిగిన అన్యాయంపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ పిలుపు మేరకు సోమవారం సాయంత్రం మూసాపేట చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి రాస్తారోకో నిర్వహించి కేంద్రానికి, బిజెపికి, నిర్మల సీతారామన్ కు వ్యతిరేకంగా ఫ్ల కార్డులు పట్టుకుని పెద్ద ఎత్తు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం నుంచి 8 మంది ఎంపీలను గెలిపిస్తే కనీస కృతజ్ఞత లేకుండా రాష్ట్రానికి మొండి చేయి చూపించారని ధ్వజమెత్తారు. బడ్జెట్లో రాష్ట్రానికి కేంద్రం పెద్ద గుండు సున్నా ఇచ్చిందని, తెలంగాణ ప్రజలు కూడా రానున్న ప్రతి ఎన్నికల్లో బిజెపికి అంతే స్థాయిలో తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. తెలంగాణ ప్రజల ఆత్మాభిమానాన్ని తక్కువ అంచనా వేయొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అసెంబ్లీ ముట్టడి బయలుదేరిన తాజా మాజీ సర్పంచ్లను అరెస్టు చేసిన పోలీసులు



**చేగుంట ఫిబ్రవరి 5 నవభూమి–** మెదక్ జిల్లా చేగుంట మండలంలోని పలు గ్రామపంచాయతీలలో గత ఐదు సంవత్సరాలు గ్రామలలో అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతూ గ్రామ అభివృద్ధి దేయంగా పనిచేసే ప్రభుత్వం నుంచి అందవలసిన బిల్లులు రాక 14 నెలలు కావస్తున్న పట్టించుకోని ప్రభుత్వం అసెంబ్లీ నిర్వహిస్తున్న సందర్భంగా అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి ముందస్తు ఉదయం తెల్లవారుజామున గ్రామ సర్పంచ్ లను ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చిన పోలీస్ సిబ్బంది ఈ సందర్భంగా తాజా మాజీ సర్పంచులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో గ్రామ అభివృద్ధిలో తోడ్పడుతూ తన వంతు సహాయ సహకారాలతో ప్రభుత్వం నమ్మి గ్రామ అభివృద్ధి కోసం అనేక పనులు నిర్వహించడం వల్ల బిల్లులు రాక ఇబ్బంది పడుతున్నాము కొన్ని గ్రామాలలో తమ సొంత ఆశలముకొని గ్రామ అభివృద్ధి కోసం పెట్టిన 14 నెలలుగా రాకపోవడంతో అప్పులు తెచ్చి మిత్తులు కట్టలేక పోతున్నామని తెలిపారు ప్రభుత్వం తాజా మాజీ సర్పంచ్ల పైన దయ తలచి బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మక్కా రాజుపేట మాజీ సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్ చెట్ల తిమ్మాయిపల్లి మాజీ సర్పంచ్ మోహన్ రాథోడ్ నడిమి తాండ తాజా మాజీ సర్పంచ్ స్వాతి శ్రీనివాస్ లను పోలీసులు అరెస్టు చేసిన్నారు

## జన్వాడ గ్రామంలో శ్రీశ్రీ పెద్దమ్మ తల్లి జాతర 3వ వార్షికోత్సవం





**శంకర్ పల్లి ఫిబ్రవరి 4 నవభూమి విలేఖరి–** చేవెళ్ల నియోజక వర్గం లోని శంకర్ పల్లి మండలం జన్వాడ గ్రామంలో ఘనంగా జరుగుతున్న శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి జాతర మూడవ వార్షికోత్సవ మహోత్సవం లో పాల్గొని అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ పామెన భీమ్ భరత్ గారు ... మరియు వీరితోపాటు పాల్గొన్న శంకర్పల్లి మండలం ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మరియు జన్వాడ గ్రామ మాజీ ఎంపీటీసీ మైసయ్య గారు , ముదిరాజ్ సంఘ వైస్ ప్రెసిడెంట్ మన్నెం వెంకటేష్ బైగల రాములు శ్రీశైలం, ఆలయ కమిటీ నిర్వాహకులు మరియు ఆలయ కమిటీ చైర్మన్ బైగల రాజు, వైస్ చైర్మన్ కొండకల్ మహేందర్ మరియు సీనియర్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## టీజేఎస్ జిల్లా కన్వీనర్గా రెండవసారి ఎంపికైన వర్ధ బోయిన బాబు

**ఏనుకూరు, నవభూమి, ఫిబ్రవరి 4:** తెలంగాణ జన సమితి జిల్లా కన్వీనర్ గా వర్ధ బోయిన బాబు రెండోసారి ఎంపికైనారు. ఖమ్మంలో మంగళవారం జరిగిన ఆ పార్టీ ప్లీనరీ సమావేశంలో వద్దబోయిన బాబును జిల్లా కన్వీనర్ గా ఎన్నుకున్నట్టు తెలిపారు. తనను కన్వీనర్ గా ఎంపిక చేసిన తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం తెలిపారు.

## జగదాంబ అమ్మవారి ఆలయం
# 19వ వార్షికోత్సవం ముగింపు పూజ కార్యక్రమం

■ **కొడంగల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎనుముల తిరుపతి రెడ్డి**

**వికారాబాద్ ఫిబ్రవరి 4 నవభూమి జిల్లా ప్రతినిది–** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్ ఆధ్వర్యంలో వెంకటాపూర్ తండాలో నిర్మించబడిన జగదాంబ అమ్మవారి ఆలయంలో 18వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గత మూడు రోజులుగా పూర్ణాహుతి, ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా మంగళవారం చివరి రోజు డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఫెరి రాజేష్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి తో కలిసి వికారాబాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ దంపతులుపాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కిషన్ నాయక్ ని శాలువాతో సన్మానించారు.
ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాములు జిల్లా ఆర్టిఏ సభ్యుడు ఎర్రవల్లి జాఫర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి ప్రముఖ న్యాయవాది పరశు రాం నాయక్ ఆనంద్ శ్రీనివాస్ ముదిరాజ్ మాజీ కౌన్సిలర్లు మాలే గాయత్రి లక్ష్మణ్, దేవి రెడ్యానాయక్, నాయకులు మాలే లక్ష్మణ్, దీపు, సర్వరాజ్, రెడ్యానాయక్, సందీప్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు









# కాగిత రహిత కార్యకలాపాలపై అవగాహన కార్యక్రమం

**రామగిరి–నవభూమి:** సింగరేణి సంస్థలో వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి ప్రవేశపెట్టనున్న ఇ–ఆఫీస్ విధానంలో భాగంగా సంస్థ లోని వివిధ విభాగాల కార్యాలయాలలో కాగిత రహిత కార్యకలాపాలు నిర్వహించడానికి ఏరియాలోని వివిధ గనులు, విభాగాధిపతులకు అవగాహన కల్పించడం కోసం మంగళవారం జి.యం. కార్యాలయంలో ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి రామగుండం–3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సులభతర కార్యాలయ విధానం అమలు చేయడంలో భాగంగా కాగిత రహిత సేవలు భద్రతతో నిర్వహించడమే కాకుండా, సకాలంలో సంబంధిత అధికారుల ఆమోదం పొందేలా ఇ–ఆఫీస్ విధానాన్ని రూపొందించారని అన్నారు. ఈ విధానం ద్వారా నోట్ ఫైళ్లు, ఉత్తర ప్రత్యుత్తరాలు ఒక కార్యాలయం నుండి ఇంకో కార్యాలయానికి క్షణంలో పంపించడమే కాకుండా త్వరగా ఉన్నతాధికారుల ఆమోదం లభించే అవకాశం ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా ఈ పద్ధతిలో అధికారులు నిర్వహించిన అన్ని ఉత్తర ప్రత్యుత్తరాలు, ఇతర కార్యకలాపాలు ఆన్లైన్లో భద్రంగా పొందుపరచబడతాయని తెలిపారు. ఈ విధానం ద్వారా కాగితాల వినియోగం చాలా వరకు తగ్గుతుందని, తద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహద పడుతుందని అన్నారు. తదుపరి కార్పొరేట్ ఇ.ఆర్.పి. విభాగం ఐ.టి. మేనేజర్ ఎం.కిరణ్ కుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా హాజరైన



అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ ఇ.ఆర్.పి. విభాగం డి.జి.ఎం. బి.హరప్రసాద్, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఎస్వోటుజిఎంలు గుంజపడుగు రఘుపతి, బండి సత్యనారాయణ, ఫైనాన్స్ ఏజిఎం పి.శ్రీనివాసులు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు సి.హెచ్.వెంకటరమణ, జె.రాజశేఖర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ యం.రామ్మోహన్, విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, బి.సుదర్శనం, బి.రాజేంద్రకుమార్, డి.జనార్ధనరెడ్డి, పి.రాజారెడ్డి, కాశీ విశ్వేశ్వర రావు, బి.వి.సత్యనారాయణ, కె.ఐలయ్య, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, షబ్బీరుద్దీన్, ఆర్.రాజేశ్వరి, సుజీత్, ఇతర అధికారులు పాల్గొన్నారు

# పాల్వంచలో ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ వార్షిక పూజలు

■ **పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**

**పాల్వంచ ఫిబ్రవరి 4 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ మండలం పరిధి లోని లక్ష్మీదేవిపల్లి లోగల శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం 11 వ వార్షికోత్సవ పూజలను ఘనంగా నిర్వహించారు. దేవాలయం అర్చకులు బ్రహ్మశ్రీ పెద్దోజు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం పతాకావిష్కరణ, ఉత్సవమూర్తులకు అభిషేకాలు, మహాగణపతి పూజ, మండపారాధన, మూలమంత్రాలతో హెూమము, ఉత్సవమూర్తుల పల్లకీసేవ, మహానైవేద్యం వంటి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా సుమారు 500 మంది భక్తులకు అన్నదానం చేశారు. ఈ పూజా కార్యక్రమాల్లో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, పూజలు చేశారు.



**వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ నూతన కమిటీని సన్మానించిన కొత్వాల**

ఈ సందర్భంగా ఇటీవల నూతనంగా ఎన్నికైన దేవాలయ నూతన కమిటీని కొత్వాల అభినందించారు. శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో దేవాలయం ధర్మకర్త కాపర్తి వెంకటాచారి, అధ్యక్షులు నాంపల్లి వేణుగోపాలాచారి, గంధం నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు

## కృతజ్ఞతలు తెలిపిన మాజీ ఉపసర్పంచ్ అల్లే శ్రీనివాస్



**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రివర్యులు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సీ. లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు సక్సెస్ అయ్యాయని, అందుకు సహకరించిన పెద్దలకు, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు రాజాపూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు అల్లే శ్రీనివాస్ తెలిపారు. గతంలో కంటే అధికంగా పార్టీ శ్రేణులు, లక్ష్మారెడ్డి అభిమానులు రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారని తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గం లోని అన్ని మండలాల నుండి, గ్రామాల నుంచి టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి కార్యక్రమాలను జయప్రదం చేయడం జరిగిందన్నారు. ప్రజల శ్రేయస్సు కోరే లక్ష్మారెడ్డి నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకలను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి అల్లే శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

# నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి, మాజీ మున్సిపల్ చైర్మన్



**జడ్చర్ల నవభూమి ప్రతినిధి:** దేవరకద్ర నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు ఆలా వెంకటేశ్వర్ రెడ్డి వారి సతీమణి ఆలా మంజుల కుమార్తె ప్రీతి రెడ్డి నిశ్చితార్థం వేడుకల్లో మాజీ మంత్రి వర్యులు, మహబూబ్ నగర్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ చర్లకొల్ల లక్ష్మారెడ్డి, జడ్చర్ల మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# సేవాలాల్ శ్రీనివాస్ నాయక్ చెప్పే మాటలన్నీ అబద్ధాలు..!



**షాద్ నగర్ నవభూమి ప్రతినిధి :** సేవాలాల్ శీను అలియాస్ సభావత్ శ్రీనివాస్ నాయక్ చెప్పే మాటలన్నీ మాయమాటలు పచ్చి అబద్దాలని, తన గన్ లైసెన్స్ కోసం హత్యాయత్నం కథను చిత్రీకరిస్తున్నారు తప్పా ఇందులో ఏ మాత్రం నిజం లేదని, డ్రైవర్ గా నన్ను, నా స్నేహితుడైన మోతిలాల్ను పావులుగా వాడుకొని సీఐ జములప్పను, రియల్ ఎస్టేట్ వ్యాపారి మహేందర్

# తెలంగాణ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ డైరీని ఆవిష్కరించిన బిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న

**పాల్వంచ ఫిబ్రవరి 4 నవభూమి ప్రతినిధి:** మణుగూరు లోని బీటీపీఎస్ లో మంగళవారం కర్మాగార చీఫ్ ఇంజనీర్ బి బిచ్చన్న తెలంగాణ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ నూతన డైరీ, క్యాలెండర్ల ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కర్మాగారంలో అధిక విద్యుత్ ఉత్పత్తికి ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. వృత్తిపర మైన నైపుణ్యాన్ని పెంపొందించు కుంటూ సాంకేతిక సమస్యలను అధిగమించాలని సూచించారు.

# గన్ లైసెన్స్ కోసం సేవాలాల్ శ్రీను ఆడుతున్న ఒక డ్రామా..?

- అతనిపై హత్య కాదు.. మాపై హత్య చేయడానికి కుట్ర పన్నుతున్నారు
- నేను ఎవరికి లొకేషన్ షేర్ చెయ్యలేదు చేసిందే సేవాలాల్ శ్రీను..!
- నా జీతం ఇవ్వలేదు... అడ్వాన్సా ఇస్తా అన్న రెండు లక్షలు కూడా ఇవ్వలేదు..!
- డ్రైవింగ్ సీట్లో ఉంటే నా ఫోను నా చేతిలో ఉండదు
- మొబైల్ ఎక్స్పర్ట్ సేవాలాల్ శ్రీనే, డాటా తీసేసుకుంటాడు ఏమేమో చేస్తాడు..?
- సీఐ జములప్పకు, మహేందర్ కు 1% కూడా సంబంధం లేదు
- అతనిపై మేము కూడా ఫిర్యాదు చేసాం..?
- మీడియా సమావేశంలో సేవాలాల్ శ్రీను డ్రైవర్ కృష్ణ, మోతిలాల్
- మా అన్నకు ఏమన్నా జరిగితే సేవాలాల్ శ్రీనుదే పూర్తి బాధ్యత
- కృష్ణ సోదరుడు మోహన్ హెచ్చరిక




**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** సేవాలాల్ శీను అలియాస్ సభావత్ శ్రీనివాస్ నాయక్ తన గన్ లైసెన్స్ కోసం హత్యాయత్నం కథను చిత్రీకరిస్తున్నారు తప్పా ఇందులో ఏ మాత్రం నిజం లేదని, డ్రైవర్ గా నన్ను, నా స్నేహితుడైన మోతిలాల్ను పావులుగా వాడుకొని సీఐ జములప్పను, రియల్ ఎస్టేట్ వ్యాపారి మహేందర్ ను బద్నాం చేయడానికి చేస్తున్న కుట్రకోణం అని సేవలాల్ శ్రీను డ్రైవర్ గా పనిచేస్తున్న కృష్ణ, అతని స్నేహితుడు మోతిలాల్ మీడియా ముందు తమ గోడును వెళ్ళబోసుకున్నారు. మంగళవారం ఈ మేరకు ఓ హోటల్లో జరిగిన మీడియా సమావేశంలో సేవలాల్ శ్రీను తన గన్ లైసెన్స్ కోసం పోలీసులను మభ్యపెట్టడానికి ఆడుతున్న నాటకాంగా వారు అనుమానించారు. తన పేరు కృష్ణ అని, రెండు లక్షల రూపాయలు అడ్వాన్సా ఇస్తానంటే రెండు నెలల క్రితం సేవలాల్ శ్రీను వద్ద డ్రైవర్గా చేరానని తెలిపారు. గతంలో కూడా ఇతని వద్ద డ్రైవర్ గా పని చేశానని, ఇప్పటికీ జీతం సక్రమంగా ఇవ్వడం లేదని, ఇస్తానన్న రెండు లక్షల రూపాయలు కూడా ఇవ్వలేదని వివరించారు. తాను కార్ డ్రైవింగ్ సీట్లు కూర్చోగానే సేవలాల్ శ్రీను తన ఫోన్ లాక్కుంటారని పేర్కొన్నారు. మొబైల్స్ ఆపరేటింగ్ లో ఎక్స్పర్ట్ సేవాలాల్ శ్రీను అని, డాటా మొత్తం తీసుకుంటాడని, మొబైల్ ను ఏం ఏం చేస్తాడో తనకు తెలియదన్నారు. మోతిలాల్ అనే వ్యక్తి తన క్లాస్మేట్ అని, మోతిలాలు నీకు ఎలాగా పరిచయం కదా గన్లైన్ సెన్స్ కోసం మోతిలాల్ కు లొకేషన్ షేర్ చెయ్యి అని, మోతిలాల్ మహేందర్ వారితో చేతులు కలిపి తనపై హత్యకు మరోసారి ప్రయత్నం చేస్తున్నారని కేసు పెట్టవచ్చని చెప్పారని, ఇలాంటి విషయాల్లో నేను జోక్యం చేసుకోలేను, నీ వద్ద డ్యూటీ కూడా చేయలేనని తేల్చి చెప్పినట్లు వెల్లడించారు. అయితే మర్నాడు తాను శ్రీను వద్దకు రాగానే నువ్వు మోతిలాల్ కు లోకేషన్ పంపావు, లొకేషన్ నీ ఫోన్ నుండి వెళ్ళింది.. నన్ను హత్య చేయడానికి మీరందరూ కుట్ర చేస్తున్నారు అని చెప్పేసి నీ మీద కేసు పెడతానని బెదిరించారని పేర్కొన్నారు. అంతేకాకుండా మోతిలాల్ అనే వ్యక్తికి లొకేషన్ షేర్ తాను చేసినట్లు, అలాగే ఫోన్ రికార్డులు కూడా ఉన్న దగ్గర ఉన్నాయని చెప్పి జిల్లా ఎస్పీకి కూడా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా ఎంపీ మల్లురవితో ఎస్పీ మేడంకి ఫోన్ చేయించుకున్నాడని వివరించారు. సస్పెన్స్ కింద కేసు నమోదు చేయడం, అందులో వారి పేర్లు పెట్టడం జరిగిందన్నారు. సిఐ జములప్ప, వ్యాపారి మహేందర్ కు మాకు మధ్య ఎలాంటి ఫోన్ కాల్స్ కానీ లొకేషన్ షేరింగ్ కానీ జరగలేదని, గతంలో ఉన్న పాల్స్ ఎలిగేషన్ను తెరపైకి తెచ్చి తన గన్ లైసెన్స్ కోసం శ్రీనివాస్ నాయక్ ఆడుతున్న గలీజు నాటకమన్నారు. ఇందులో సిఐకి గాని, మహేందర్ గాని మాకు 1% కూడా సంబంధం లేదని కృష్ణ, మోతిలాల్ స్పష్టం చేశారు. తన సోదరుడు కృష్ణకు ఏమన్నా ప్రాణహాని జరిగితే దానికి పూర్తి బాధ్యత సేవలల్ శ్రీనివాస్ నాయక్ దే ఉంటుందని హెచ్చరించారు. అలాగే మోతిలాల్ తండ్రి కూడా శ్రీనివాస్ నాయక్ ను హెచ్చరించారు.

# ప్రజలందరూ పండగ చేసుకుంటే కాంగ్రెస్‌కు కడుపుబ్బింది..!

- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య
- షాద్ నగర్‌లో ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం
- బిజెపి పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ ఆధ్వర్యంలో కార్యక్రమం



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** ప్రజలు అందరూ బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేస్తూ పండుగ చేసుకుంటూ ఉంటే ఇది చూసి కాంగ్రెస్ పార్టీకి కడుపు ఉబ్బిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, షాద్ నగర్ బిజెపి సీనియర్ నాయకులు అందే బాబయ్య విమర్శించారు. మంగళవారం షాద్ నగర్ పట్టణ ముఖ్య కూడలిలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడిన అందే బాబయ్య రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. సామాన్యులకు పేదలకు మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన ఈ బడ్జెట్ ప్లాన్ చూసి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కళ్ళు మండుతున్నాయని, కడుపు ఉబ్బిపోతుందని ఎద్దేవా చేశారు. రైతాంగానికి సామాన్య ప్రజలకు ఎంతో మేలు చేసే బడ్జెట్ చూసి ఈర్ష చెందుతున్నారని అన్నారు. ఎంతోమంది కాంగ్రెస్ పార్టీలో ఉన్న రైతులకు సామాన్య ప్రజలకు ఈ బడ్జెట్ ద్వారా లబ్ధి చేకూరడం లేదా అని అందె బాబయ్య ప్రశ్నించారు. 2014 నుండి ఇప్పటివరకు ప్రధాని మోడీ పాలన చూసి సామాన్య పేద మధ్యతరగతి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఈ సందర్భంగా వివరించారు. అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేసిన బడ్జెట్ ఇదని అన్నారు. పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ మాట్లాడుతూ.. 2014 ముందు దేశం ఎన్నో అప్పుల్లో కూరుకుపోయిందని ప్రధాని మోడీ వచ్చాక వరుసగా మూడు దఫాలుగా అందరికీ ఆమోదయోగ్యమైన బడ్జెట్ ను కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఇది చూసి ఓర్వలేక కాంగ్రెస్, టిఆర్ఎస్ నాయకులు మండిపడుతున్నారని అన్నారు. బిజెపి యువ నాయకులు వంశీకృష్ణ మాట్లాడుతూ. సామాన్య పేద మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఊరట కల్పించిన కేంద్ర ప్రభుత్వానికి నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# అంగరంగ వైభవంగా శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయంలో రథసప్తమి ఉత్సవాలు

**భారీగా తరలివచ్చిన భక్తులు**

**భక్తుల సౌకర్యార్థం సౌకర్యాలు కల్పించిన ఆలయ కమిటీ ఈవో నరేందర్**







**వికారాబాద్ ఫిబ్రవరి 4 నవభూమి జిల్లా ప్రతినిధి-** అంగరంగ వైభవంగా శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయంలో రథసప్తమి వేడుకలు బ్రహ్మాండంగా నిర్వహించారు ఆలయ కమిటీ ఈవో నరేందర్ ఆలయ ధర్మకర్త పద్మనాభ స్వామి ఆధ్వర్యంలో స్వామివారికి పల్లకి సేవలో ఊరేగింపు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు ఉదయం ఏడు గంటలకు సూర్యప్రభ వాహనం 9 గంటలకు హనుమాన్ వాహనం 10 గంటలకు ముత్యాల పందిరి వాహనం 11 గంటలకు గరుడ వాహనం మూడు గంటలకు గజవాహనం నాలుగు గంటలకు సింహ వాహనం సాయంత్రం ఐదు గంటలకు చంద్రప్రభ వాహనం మంగళవారం స వాహనాల సేవా కార్యక్రమాలు నిర్వహించారు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఈవో డి నరేందర్ ఆలయ ధర్మకర్త పద్మనాభం తీర్థప్రసాదాలు అందజేశారు శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయంలో రథసప్తమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు

# ట్రాన్స్ఫార్మర్ కాపర్ వైర్‌ను దొంగలించిన గుర్తు తెలియని వ్యక్తులు



**రామగిరి-నవభూమి:** రామగిరి మండలం బేగంపేట గ్రామ శివార్లో గత రెండు రోజులు క్రితం ఎస్ ఎస్ - 76/25 కేవీఏ ట్రాన్స్ పార్మర్ టాప్ కవర్ పగలగొట్టి అందులోని కాపర్ వైర్ ను ఎత్తుకెల్లినట్లు ట్రాన్స్ కో ఏఈ కే. మహేందర్ రెడ్డి తెలిపారు. అక్కడి రైతులు మోటార్ లు పెట్టగ, మోటార్ లు పనిచేయకపోవడంతో ట్రాన్స్ పార్మర్ వద్దకు వెల్లి చూడగా ట్రాన్స్ పార్మర్ పగలగొట్టి ఉండటాన్ని చూసి లైన్ మెన్ కి తెలుపగా వారు ట్రాన్స్ కో ఏఈ కే. మహేందర్ రెడ్డి కి తెలియజేశారు. కాపర్ వైర్ విలువ రూ. 10 వేల వరకు విలువ ఉంటుందన్నారు. మంగళవారం రామగిరి పీఎస్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.

## మారు పేర్ల సమస్యను సింగరేణి యాజమాన్యం

# విజిలెన్స్ విచారణ పేరుతో నిర్లక్ష్యం తగదు

■ ఐఎఫ్టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ. వెంకన్న






**రామగిరి-నవభూమి:** మారుపేర్ల బాధితుల సంఘం ఆధ్వర్యంలో ఆర్జీ-3 డివిజన్ లో పాదయాత్ర నిర్వహించి జీఎం కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం జీఎం కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్టీయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ. వెంకన్న మాట్లాడుతూ సింగరేణి లో విజిలెన్స్ డిపార్ట్మెంట్ అనుసరిస్తున్న విధానాలు కార్మికులకు శాపంగా మారుతున్నాయని, విజిలెన్స్ కు వెళ్లిన కేసులు ఎలాంటి పరిష్కారానికి నోచుకోక సంవత్సరాల తరబడి కార్మికులు మానసిక శోభ అనుభవిస్తున్నారని అన్నారు. విజిలెన్స్ డిపార్ట్మెంట్ పారదర్శకంగా నిజాయితీగా జవాబుదారి తనంగా లేకపోవడం ఆక్షేపించాల్సిన విషయం. కార్మికుల వారసులు ఎలాంటి తప్పు చేయక పోయినప్పటికీ రికార్డులలో జరిగిన పొరపాట్లను ఆసరా చేసుకుని వారిని అనేక రకాలుగా వేధిస్తున్నారని అన్నారు. కార్మికులు విజిలెన్స్ కు పోయిన ఎవరిని సంప్రదించాలో దిక్కుతోచని పరిస్థితి, జనరల్ మేనేజర్స్ ని అడిగిన పర్సనల్ డిపార్ట్మెంట్స్ అడిగిన వారికి సంబంధం లేదని, విజిలెన్స్ వాళ్ళకే అన్నీ తెలుసు వారిని కలవండని జవాబిస్తున్న పరిస్థితి అన్నారు. కార్మికులు కార్మిక సంఘాలు విజిలెన్స్ అధికారులను కలవడానికి ప్రయత్నించిన వారి నుండి సమాచారం సేకరించడానికి ప్రయత్నించిన వారు స్పందించకపోగా నిర్లక్ష్యమైన సమాధానమిస్తున్నారనీ విజిలెన్స్ అనేటువంటిది ఒక మాఫియా లాగా పనిచేస్తుందనీ, దీనిని ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. దీంట్లో పనిచేసే ఉన్నతాధికారులంతా వివిధ డిపార్ట్మెంట్ లో పనిచేసే వారే ఇది స్వతంత్ర సంస్థ కాదు దీని జనరల్ మేనేజర్ దీని బాధ్యతలు చూస్తున్నప్పటికీ విజిలెన్స్ కి వెళ్లిన కేసులను వాటి పురోగతిని కార్మిక కుటుంబాలకు, యూనియన్ కు తెరపాల్సిన బాధ్యత ఉందని ఇదే విధానం విజిలెన్స్ కొనసాగించినట్టయితే కార్మికులు తీసుకునే నిర్ణయాలకు సింగరేణి యజమాన్యమే పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు.

కార్మికుల పిల్లల ఓపికకు పరీక్ష పెట్టకుండా కేసుల పురోగతిని తెలిపే బాధ్యతను ఒక సెల్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసు ల పురోగతిపై బాధితులకు వివరించడానికి వారికి మనోధైర్యం కల్పించడానికి సింగరేణి యాజమాన్యం నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి అశోక్, నాయకులు ఎం కాంతయ్య, మారు పేర్ల బాధితుల సంఘం నాయకులు శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతతోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం: మహాజన

■ మహాజన వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కో కన్వీనర్ డప్పు రామస్వామి

■ మాదిగ జర్నలిస్ట్ ఫోరం(ఎంజేఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు లాలయ్య మాదిగ





**చేవెళ్ల, ఫిబ్రవరి 04 నవభూమి :**మాదిగ జర్నలిస్టుల ఐక్యతకై,వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తుందని మహాజన వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కో కన్వీనర్ డప్పు రామస్వామి, మాదిగ జర్నలిస్ట్ ఫోరం(ఎంజేఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు లాలయ్య మాదిగ అన్నారు. సోమవారం ఎస్సీ వర్గీకరణకై మందకృష్ణ మాదిగ ఈనెల 7వ తేదీ హైదరాబాద్ మహానగరం జరుపతలపెట్టి లక్ష డప్పులు- వేయ్యి గొంతులు సాంస్కృతిక మహా ప్రదర్శనను జయప్రదం చేయాలని చేవెళ్ల నియోజకవర్గం మాదిగ జర్నలిస్టుల ఆధ్వర్యంలో జిపిఆర్ గార్డెన్ లో సన్నాహక సమావేశం జరిగింది. సీనియర్ జర్నలిస్ట్ బుచ్చన్న అధ్యక్షతన జర్నలిస్టుల సన్నాహక సమావేశానికి డప్పు రామస్వామి,లాలయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మద్దిలేటి మాదిగ ఉపాధ్యక్షులు క్యాసారం శంకర్రావు మాదిగలు హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తి ఎంతో పవిత్రమైనదని,మాదిగ జాతి భవిష్యత్తుకై మందకృష్ణ మాదిగ ఈనెల 7వ తేదీన హైదరాబాద్ మహానగరంలో చేపట్టిన లక్ష డప్పులు 1000 గొంతులు సాంస్కృతిక మహా ప్రదర్శనకు డప్పులతో తరలి రావాలని పిలుపునిచ్చారు న్నారు. జిల్లాలోని మాదిగ జర్నలిస్టుల హక్కుల సాధన కొరకు పోరాడుతామని, మాదిగ జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, మాదిగ జర్నలిస్టులకు ప్రభుత్వం అన్ని విధాల సహయ సహకారాలు అందించి, వారి అభివృద్ధికి కృషి చేయాలని, ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు మాదిగ జర్నలిస్టులకు అందే విధంగా కృషి చేయాలని అన్నారు. 30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ పోరాటంలో ఏ బి సి డి ల వర్గీకరణ కొరకు ఎంతోమంది అమర వీరులు తమ కుటుంబాలను తమ జీవితాలను లెక్కచేయకుండా, ఏబిసిడి వర్గీకరణ అయితే నా జాతి బాగుపడుతుందని వారి జీవితాలను త్యాగం చేసి అమరులయ్యారని తెలిపారు. ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో 1994 .లో 20 మంది యువకులతో మొదలైన ఎమ్మార్పీఎస్ సుదీర్ఘ పోరాటం మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఒక మాదిగలకే కాకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజలకు అన్యాయం జరిగితే పోరాడిన సంగతి మనందరికీ తెలుసునని అన్నారు. పాలకులకు ఎన్నికలు వచ్చినప్పుడు ఎమ్మార్పీఎస్ ను ఒక యంత్రాంగంగా వాడుకొని ఓట్లు వేయించుకొని మాదిగలను బానిసలుగా చూస్తున్నారే తప్ప రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు సుముకుత చూపడం లేదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఎస్సీల ఏబిసిడిలు వర్గీకరణను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. జూలై 7న ఎమ్మార్పీఎస్ సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 30 సంవత్సరాలు నిండిన సందర్భంలో ఏ బి సి డి ల వర్గీకరణ కోసం అమరులైన అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ వారి త్యాగాల ఫలితంగా ఎస్సీ వర్గీకరణ అమలు విజయానికి ఎంతో దూరం లేదని అన్నారు. మన డప్పు, మన పాట ద్వారా ఎన్నో ఉద్యమాలకు ప్రాణం పోసి, నడక నేర్పి ఎన్నో విజయాలు సాధించామన్నారు. 50 ఏళ్లుగా ఏకపక్షంగా రిజర్వేషన్ ఫ లాలను అనుభవిస్తున్న మాలలు ఎస్సీ వర్గీకర ణను వ్యతిరేకిస్తున్నారని, వారికి మనమంతా సంఘటితమై పోరాటం చేసి మన హక్కులను సాధించుకోవాలని, మన పోరాటానికి కలం తోడై కదలి రావాలని జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగళ్ల ప్రవీణ్ కుమార్ మాదిగ, సీనియర్ జర్నలిస్టులు చంద్రశేఖర్, రాజు,శ్రీధర్, మహేష్,రమేష్, నరసింహా, నవీన్, సంజీవ, శేఖర్, శ్రీను, అనిల్, విజయ్, రాములు, రామస్వామి, సందీప్, లోకరాజు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన మాజీ గ్రంథాలయ డైరెక్టర్



**రామగిరి–నవభూమి:** రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఇజ్జగిరి రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. సిఎం రేవంత్ రెడ్డి తో కలిసి సింగపూర్, దావోస్ పర్యటనలు దిగ్విజయంగా పూర్తి చేసుకుని రూ.1.79 లక్షల కోట్లు పెట్టుబడులను మన రాష్ట్రానికి సాధించుకుని తీసుకవచ్చిన ఐటీ, మరియు పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని మర్యాద పూర్వకంగా హైదరాబాద్ సచివాలయంలో కలిసి అభినందనలు తెలపడం జరిగింది. ప్రతి ఒక్క జిల్లాలో, నియోజక వర్గాల్లో నిరుద్యోగులకు ఐటీ, సాఫ్ట్వేర్, హార్డ్వేర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మీద కోచింగ్ సెంటర్ లు పెట్టించి గ్రామీణ యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని కోరడం జరిగింది.

# పలువురు తహసిల్దార్ల బదిలీ




**రామగిరి–నవభూమి:** రామగిరి తహసీల్దార్ రామచంద్రరావు ను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అలాగే పెద్దపల్లి జిల్లాలోని పలువురు తహసీల్దార్లను బదిలీ చేస్తూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఉత్తర్వులను జారీ చేశారు. ఇందులో జగదీశ్వర్ రావు పెద్దపల్లి కలెక్టరేట్ సూపరిండెంట్ నుండి శ్రీరాంపూర్ తహసీల్దార్, జె. సునీత సూపరిండెంట్ ఆఫ్ కలెక్టరేట్ నుండి ఓదెల కు, ఎండి వకీల్ కాల్వ శ్రీరాంపూర్ నుండి ధర్మారం కు, బి రామచంద్రరావు రామగిరి నుండి సుల్తానాబాద్ కు, బి మధుసూదన్ రెడ్డి సుల్తానాబాద్ నుండి ముత్తారం కు, బి సుమన్ ముత్తారం మండలం నుండి రామగిరి మండలానికి, ఎండి ఆరిపోద్దిన్ ధర్మారం మండలం నుండి పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ కు సూపర్డెంట్ గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.


# బిజెపి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి చిత్రపటాన్ని పాలాభిషేకం



**ఏనుకూరు,నవభూమి,ఫిబ్రవరి 4:** ఆదాయపన్ను పన్నెండు లక్షల రూపాయల వరకు పన్ను మినహాయింపు ఇచ్చినందుకు కృతజ్ఞతగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోవూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏనుకూర్ మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్నెండు లక్షల రూపాయల వరకు ఆదాయపన్ను మినహాయింపు ఇవ్వడం మధ్యతరగతి ప్రజలకు ఉద్యోగులకు మేలు చేసినట్లయిందని ఆయన తెలిపారు. ఈ బడ్జెట్ మూలంగా మధ్యతరగతి ప్రజల లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని ఆయన అన్నారు.కేంద్ర బడ్జెట్ పై కాంగ్రెస్ పార్టీ నిరసనలు తెలపడం దెయ్యాలు వేదాలు వళ్ళించినట్లవుతుందని ఆయన విమర్శించారు.కేంద్ర బడ్జెట్లో అన్ని రాష్ట్రాల ప్రజలకు మేలు కలిగే పథకాలను రూపొందించడం జరిగిందని ప్రజలలో బడ్జెట్ పై కేంద్ర ప్రభుత్వం పని తీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు.

# బదిలీపై వెళ్తున్న తాసిల్దార్‌ను సన్మానించిన మాజీ జడ్పీటీసీ, మాజీ ఎంపీటీసీ





**రామగిరి–నవభూమి:** సామాన్య రైతు కుటుంబంలో నుంచి వచ్చి రామగిరి ప్రజల మన్ననలను పొందిన రామగిరి మండల తహసీల్దార్ బి.రామచందర్ ను బదిలీల్లో భాగంగా సుల్తానాబాద్ కు వెళ్తున్న సందర్భంగా గత సంవత్సరం నర కాలం పాటు విశిష్ట సేవలందించినందుకు, అనతి కాలంలోనే ప్రజలలో తనదైన ముద్ర వేశారని, ఉద్యోగంలో భాగమైన బదిలీల సందర్భంగా వెళ్తున్న వారు అక్కడ కూడా ప్రజల అభిమానం పొందాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నామని మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, పన్నూర్ మాజీ ఎంపీటీసీ చిందం మహేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో సన్మానించడం జరిగింది. ఈకార్యక్రమంలో రామయ్య పల్లి మాజీ సర్పంచ్ బుదర్ధి బుచ్చయ్య, కల్వచర్ల మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య, కొప్పుల సునీల్ తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన కార్యక్రమం

## డాక్టర్ శరణ్య యాదవ్

**రామగిరి–నవభూమి:** ప్రపంచ అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా లయన్స్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో కల్వచర్ల లోని ప్రగతి విద్యా సంస్థల నందు లయన్స్ క్లబ్ డైరెక్టర్, ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య చే అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం డాక్టర్ శరణ్య యాదవ్ మాట్లాడుతూ క్యాన్సర్ అనేది ఒక ప్రాణాంతక వ్యాధి. ముందుగానే గుర్తించే తొందరగా నయం చేయవచ్చు. కానీ, చాలా సందర్భాలలో క్యాన్సర్ లక్షణాల గురించి తెలియకపోవచ్చు. దీని కారణంగా వ్యాధి ముదిరిపోయి చికిత్స కష్టమవుతుంది. అందువల్ల, క్యాన్సర్ అవగాహన పెంచడం చాలా ముఖ్యం. ఆకస్మిక బరువు తగ్గడం, దీర్ఘకాలిక దగ్గు లేదా గొంతు నొప్పి, శరీరంలో గడ్డలు, అలసట, చర్మ మార్పులు వంటి క్యాన్సర్ లక్షణాలు ఉన్నట్లు అనిపించినట్లయితే తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించాలని తెలిపారు. క్యాన్సర్ అనేది కేవలం చికిత్స ద్వారా గెలవాల్సిన పోరాటం కాదని, దాన్ని మూలాల నుండి తొలగించాల్సిన పోరాటం దానికి మంచి ఆహారం, ఆరోగ్యకరమైన జీవన విధానంతో మందులేని క్యాన్సర్ వ్యాధికి అడ్డుకట్ట వేయొచ్చు అని ప్రజలకు తెలియ చెప్పడమే లయన్స్ క్లబ్ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మొలుమురి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అబ్బు కేశవరెడ్డి, డైరెక్టర్స్, మాజీ జడ్పీటీసీ గంట వెంకట వెంకట రమణ రెడ్డి, మేకల మారుతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




# రైతులు విద్యుత్ కెపాసిటర్లు అమర్చుకోవాలి



**గార్ల, నవభూమి, ఫిబ్రవరి 4:** విద్యుత్ సరఫరా లో హెచ్చు, తగ్గుల నివారణకు రైతులు తమ పంపు సెట్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలని ట్రాన్స్ కో డివిజనల్ ఇంజనీర్ విజయ్ రైతులకు సూచించారు. గార్ల మండలం పోచారం గ్రామంలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సు లో ఆయన మాట్లాడుతూ గృహ వినియోగదారులందరు విధిగా ఎర్తింగ్ ఏర్పాటు చేసుకోవాలని, ప్రభుత్వం 200 యూనిట్ల విద్యుత్ ను అందిస్తుందున విద్యుత్ మీటర్లు లేని వారంత మీటర్లు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఏఈ మహేందర్ బాబు, సబ్ ఇంజనీర్ మధు, లైన్ ఇన్స్పెక్టర్ నర్సయ్య, లైన్ మెల్లు సమద్, సతీష్, సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు

# క్రీడాకారులకు జెర్సీలు పంపిణీ




**గార్ల, నవభూమి, ఫిబ్రవరి 4:** సమ్మక్క – సారలమ్మ జాతర ను పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రీడా పోటీల్లో పాల్గొంటున్న గార్ల మండలం సీతంపేట క్రీడా కారులకు మంగళవారం వడ్లమూడి దుర్గా ప్రసాద్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో భూక్యా బాబులాల్, షేక్ యాకుబ్ పాష అందించిన జెర్సీలను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు గుండా వెంకట్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువత మధ్య స్నేహ భావాన్ని పెంపొందిస్తాయని, క్రీడాకారులు పోటీల్లో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా సురేష్, మాలోతు భాస్కర్, ఏసుమల్ల రాజశేఖర్, బోడా శ్రీ కాంత్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో బిఆర్ఎస్‌కు పెరుగుతున్న ఆదరణ చూసే అక్రమ అరెస్టులు

## పార్టీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్



**గుండాల ఫిబ్రవరి 4 నవభూమి:** రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసే నాయకులను అక్రమారస్తులు చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్ అన్నారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ పిలుపుమేరకు చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళుతున్నారని ముందస్తు అరెస్టులు చేశారని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ ఏ ఎన్నికలొచ్చినా ప్రభంజనం సృష్టించడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. అరెస్ట్ అయిన వారిలో టిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి తిరుకొల్లూరి రాము, గడ్డం వీరన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు నిట్ట రాములు, యువజన విభాగం నాయకులు గంగాధరి ప్రమోద్ ఉన్నారు